

కాటారంలో బైక్ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. సంక్షేమం

- కాటారం నుంచే మార్పు జరగాలి
- ఆదరించి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్
- కాటారంలో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

కాటారం, నవంబర్ 28ః ‘ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యం.. మంథని నియోజక వర్గంలో మార్పు అనేది ముందు కాటారం నుంచే జరగాలి... పదేండ్ల కేసీఆర్ పాలనతో పాటు నేను చేసిన సేవలను చూసి ఓటు వేయండి.. మీ పిల్లల భవిష్యత్ తీర్చేదిద్దే బాధ్యత నేను తీసుకుంట.. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి చూపిస్తా... ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేళ్లలో కనీవిని ఎరుగని అభివృద్ధి చేసి చూపిస్తా’ అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. కాటారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహిం చారు. భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి పుట్ట మధు పాల్గొన్నారు. ధన్వాడ నుంచి కాటారం ప్రధాన కూడలి వరకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి పుట్ట మధు మ్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలన, తాను చేసిన సేవలు ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించకుండా ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ నాయకులు బిల్లులు తీసుకున్నారని, తాను మాత్రం నియోజక వర్గానికి 5వేల ఇండ్లు తీసుకవచ్చి ప్రతి పేదవాడికి దగ్గరుండి ఇల్లు కట్టి చూపిస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏనాడైనా పట్టించుకోలేదన్నారు. తనను గెలిపిస్తే మొదట చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి ఆయకట్టు భూములకు నీరందిస్తానని హామీ ఇచ్చారు. కాటారాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగామని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో కాటారానికి గంగ నీళ్లు తీసుకవచ్చామని చెప్పారు. నాలుగు లైన్ల రోడ్లు వేయించి అభివృద్ధికి బాటలు వేశామని వివరించారు. ఆర్డీవో కార్యాలయం తీసుకవచ్చానని, తహసీల్దార్ భవనం నిర్మించానని తెలిపారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని ప్రతి పథకం ప్రతి గడపకు తీసుకవస్తానని చెప్పారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా కూడా సేవలు అందుతాయన్నారు.

**పుట్ట మధును ఆశీర్వదించాలి**

నిత్యం ప్రజల్లోనే ఉంటూ కష్ట సుఖాలను పంచుకునే నేత పుట్ట మధును ప్రజలు ఆశీర్వదించి మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలని భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు కావాలో, కుటుంబ సభ్యుడిగా నిరంతరం అండగా ఉండే పుట్ట మధు కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. 40 ఏళ్లలో కాంగ్రెస్ నేతలు చేయని అభివృద్ధి నాలుగేళ్లలో పుట్ట మధు చేసి చూపించారన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేశ్, కర్రు నాగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రామచంద్రం, వెంకటస్వామి, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, ఎంపీటీసీ బాసాని రవి, చిట్యాల సమ్మయ్య, తైనేని సతీశ్, వినయ్ రావు, స్వామి, మందల లయ్మారెడ్డి, దుర్గం తిరుపతి, విఠల్, కుమ్మరి అశోక్, రాజేంద్రచారి, రమేశ్‌బాబు, శ్రీనివాస రెడ్డి, జక్కు శ్రావణ్, రాజబాబు, శ్రీనివాస్, శంకరయ్య, రాజేశ్, దుర్గారావు, శకుంతల శ్రీలక్ష్మీ చౌదరి, మమత తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కే పట్టం కట్టాలి

- బీసీ విద్యార్థి రాష్ట్ర కో-ఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్



మాట్లాడుతున్న నాయకులు

మంథని, నవంబర్ 28: మంథని అభివృద్ధి కోసం పుట్ట మధూకర్‌కే పట్టం కట్టాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో–ఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్ కోరారు. మంథని ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న పుట్ట మధూకర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుంకరి పోతరాజు, ప్రసాద్, పెద్దపల్లి మధూకర్, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీసీలంతా పుట్ట మధును గెలిపించుకోవాలి



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

కమాన్‌పూర్, నవంబర్ 28: మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును మంథని ఎమ్మెల్యేగా గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లా డారు. బహుజన బిడ్డ పుట్ట మధన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకుని అసెంబ్లీకి పంపిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల గొంతుకై మన సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తారన్నారు. బీసీ సంఘాలన్నీ పుట్ట మధుకు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. మంథని నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలను పెట్టిన చరిత్ర పుట్ట మధుదేనని కొనియాడారు. ఎన్నికల ప్రచార రథానికి మహనీయులు అంబేద్కర్, మహాత్మజ్యోతిరావు పూలే చిత్ర పటాలను పెట్టుకున్న గొప్ప నాయకుడన్నారు. బీసీలంతా అప్రమత్తంగా ఉండాలని, బహుజనుల ఓట్లు చీల్చేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పొన్నం నవీన్ పటేల్, ఉపాధ్యక్షులు తోట రాజ్‌కుమార్, నాయకులు కమ్మగోని చలమయ్య గౌడ్,ఆకుల రమేష్, గసిగంటి అజయ్‌లు పాల్గొన్నారు.

## బొగ్గు టిప్పర్‌ను ఢీకొట్టిన ఇసుక లారీ

కాటారం, నవంబర్ 28 : కాటారం పోలీస్ స్టేషన్ ఎదురుగా మంగళవారం రాత్రి బొగ్గు టిప్పర్‌ను వెనుక నుంచి ఇసుక లారీ ఢీకొన్న ప్రమాదంలో భువనగిరికి చెందిన డ్రైవర్ రాజేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్సై అభినవ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాటారం నుంచి భూపాలపల్లి వైపుకు బొగ్గు టిప్పర్ వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలో వెనుక నుంచి ఇసుక లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇసుక లారీ క్యాబిన్‌లో డ్రైవర్ రాజేశ్ ఇరుక్కుపోయాడు. వెంటనే అప్రమత్తమైన ఎస్సైలు అభినవ్, ప్రసాద్ స్థానికులతో కలిసి డ్రైవర్‌ను రక్షించేందుకు చర్యలు చేపట్టారు. జేసీబీ, గ్యాస్ కట్టర్ సాయంతో క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటకు తీసి ఆంబులెన్సులో భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి పుట్టకు మద్దతుగా ర్యాలీ



కమాన్‌పూర్: పుట్ట మధుకు మద్దతు తెలుపుతున్న గౌడ సంఘం నాయకులు



రామగిరి : కల్వచర్ల లో బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నేతలు

రామగిరి నవంబర్ 28 : మంథని అసెంబ్లీ నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కల్వచర్ల గ్రామంలో బైక్ నిర్వహించి ప్రచారం చేయగా బేగంపేట, నాగెపల్లి, నవాబ్ పేట, రత్నాపూర్, సెంటినరీకాలనీ, పన్నూర్, లోంకకేసారం, లద్నాపూర్, రాజాపూర్, రామయ్యపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తు తమ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు సెండ్ల సత్యనారాయణ, బుర్ర శంకర్ గౌడ్, ఉదారి సదానందం, రాచకొండ లక్ష్మణ్, వినయ్ సాగర్, పిడుగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట గౌడ సంఘం సంపూర్ణ మద్దతు**

కమాన్‌పూర్, నవంబర్ 28: మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతు ఇస్తున్నట్లు పెంచికల్‌పేట గౌడ సంఘం నాయకులు ప్రకటించారు. మంగళవారం పుట్ట మధును మంథనిలోని ఆయన నివాసం కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బైరి అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, స్వామి గౌడ్, ప్రభాకర్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, నర్సయ్య గౌడ్, కమ్మటి అంజయ్య, కమ్మటి సాయి, పడాల పద్మ, బైరి సుజాత, రశ్మిత, రాజమణి, ఎద్దు రాజయ్య పాల్గొన్నారు.

**పుట్ట మధు గెలువాలని పూజలు..!**

మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలువాలని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి ఆలయంలో మంథని దేవస్థానం ఆలయ డైరెక్టర్లు భూంపెల్లి జ్యోతి, కొలిపాక లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. పుట్ట మధు భారీ మెజార్టీతో గెలువాలని స్వామివారికి వేడుకున్నారు.

**ఊరూరా.. బీఆర్ఎస్ ప్రచారం..**

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి చివరి రోజు కావడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు వాడవాడలా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును గెలిపించాలని కోరారు. బీసీ బిడ్డను గెలిపిస్తేనే మనకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మోసపోవద్దని చెబుతూ ప్రచారం నిర్వహించారు.